# విజయవంతంగా రెండోసారి గుండెమార్పిడి

చెన్నై, న్యూస్‌టుడే: హృద్రోగంతో బాధపడుతున్న యువతికి మియాట్ ఆసుపత్రిలో రెండోసారి గుండెమార్పిడిని విజయవంతంగా పూర్తిచేశారు. గురువారం విలేకరుల సమావేశంలో వైద్య నిపుణులు డాక్టర్ వీవీ బషి, ఛైర్మన్ మల్లిక, ఎండీ మోహన్‌దాస్ దీనికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. తిరువారూరులోని వ్యవసాయ కూలీ నాగరాజు కుమార్తె అభినయ (25) బీఎస్సీ పూర్తిచేశారు. 2008లో శ్వాస సంబంధిత సమస్యతో చెన్నైలోని జనరల్ ఆసుపత్రిలో చేరగా... గుండెమార్పిడి శస్త్ర చికిత్సతో పరిస్థితిని సరిదిద్దారు. మళ్లీ ఇబ్బందులు రావడంతో ఆమె మియాట్ ఆసుపత్రికి వచ్చారు. వైద్యులు పరిశీలించి మళ్లీ గుండె మార్చాలని నిర్ణయించారు. తాజాగా ఈ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. రెండు వారాలపాటు ప్రత్యేక వార్డులో ఉంచాక అభినయ కోలుకున్నారు. రెండు రోజులలో ఆమెను డిశ్చార్జి చేయనున్నారు.




అభినయతో డాక్టర్ బషి తదితరులు